# చేవెళ్లకు జిల్లా అదనపు సెషన్స్ కోర్టు



చేవెళ్లలో జిల్లా ఆదనపు సెషన్స్ జడ్జి కోర్టు ప్రారంభం సందర్భంగా శిలాఫలకాన్ని అవిష్కరించిన జిల్లా 12వ అదనపు న్యాయమూర్తి ప్రదీప్ నాయక్

చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 28 : చేవెళ్లలోని కోర్టు భవనాల సముదాయంలో నూతనంగా రంగారెడ్డి జిల్లా ఆదనపు సెషన్స్ జడ్జి కోర్టును శుక్రవారం సాయంత్రం తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.సామ్ కోసి, రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శశీధర్‌రెడ్డిల సమక్షంలో వర్చువల్‌గా జిల్లా అదనపు కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా చేవెళ్ల కోర్టు భవనంలో జిల్లా అదనపు జడ్జి ప్రదీప్ నాయక్ సమక్షంలో కోర్టు భవనంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ కోర్టు జడ్జి దశరద రామయ్య, సీనియర్ న్యాయవాదులు రేసు మహేందర్‌రెడ్డి, రాంరెడ్డి, చేవెళ్ల కోర్టు బార్ అసోషియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యానందం, ప్రభుత్వ ప్లీడర్ యాదిరెడ్డి, చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, న్యాయవాధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ■ గిరిజన యువకుల నిరసన..



మర్పల్లి, ఫిబ్రవరి 28 : బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్, మరియమ్మల విగ్రహాలను తొల గించిన ఏసీపీ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ, మండల గోర్ సేనా యువకులు శుక్రవారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా, మంచాల్ మండలంలోని లోయపల్లిలో రెండు నెలల క్రితం ప్రతిష్ఠించిన విగ్రహాలను ఎవరికి తెలియకుండా తొలగించి తమ మనోభావాలను దెబ్బతీశారని వారు పేర్కొన్నారు. తొలగించిన విగ్రహాలను అదే స్థలంలో వెంటనే ప్రతిష్ఠించాలని, ఏసీపీపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సంఘం సభ్యులు జైసింగ్, సునీల్, పీర్యా నాయక్, రాజేశ్, సంగ్లు తదితరులు పాల్గొన్నారు.

## ■ సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం




పరిగి, ఫిబ్రవరి 28 : జాతీయ రహదారిపై సుల్తాన్‌పూర్ స్టేజీ నుంచి రంగంపల్లి, గడిసింగాపూర్ చౌరస్తా వరకు సీసీ కెమెరాల ఏర్పాటుకు అప్రైజర్స్ గ్లోరీ సంస్థ వారు రూ.3.22లక్షలు విరాళం అందజేశారు. శుక్రవారం పరిగి సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ సంతోష్‌లకు సంస్థ చైర్మన్ ఆఫ్షన్ సలాం, డైరెక్టర్ కలీంబాబాలు రూ.3.22లక్షలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ పాల్గొన్నారు.

## ■ ప్రతి ఒక్కరూ దైవమార్గంలో నడువాలి



పెద్దేముల్, ఫిబ్రవరి 28 : ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడువాలని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామ సమీపంలో వెలిసిన యాడి బాపుగాడ్ దేవస్థానంలో తాగు నీటి కోసం విఠల్ నాయక్ రూ. లక్ష 14వేలతో బోరు మోటర్ వేయించి భక్తులకు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చేయూతను అందించారు. ఈ కార్యక్రమంలో యాడి బాపు గాడ్ వ్యవస్థాపకులు , పూజారులు సురేందర్ రాథోడ్, శాంతిదేవి, భక్తులు పాల్గొన్నారు.

## ■ సంతలో వసతులు కల్పిస్తాం



బంట్వారం, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలో కొనసాగుతున్న మేకల సంతలో అన్ని వసతులు కల్పిస్తామని ఏఎంసీ డైరెక్టర్ పోచారం యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రెండో సంత కావడంతో ఆయన పర్యటించి రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా నీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు అందిస్తామన్నారు. ఇప్పటికైతే రైతులకు, కొనుగోలుదారులకు ఉదయం భోజన సౌకర్యం కల్పించామని, దీన్ని కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## కోటబాసుపల్లిలో పులిపిల్ల లభ్యం



తాండూరు రూరల్, ఫిబ్రవరి 28: తాండూరు మండలం, కోటబాసుపల్లి కేరళ మోడల్ స్కూల్ సమీపంలో శుక్ర వారం చిరుతపులి పిల్ల కొనఊపిరితో పడి ఉంది. దీన్ని గమనించిన గ్రామ స్తులు అటవీశాఖ, పోలీసులకు సమా చారం ఇచ్చారు. అటవీ శాఖ అధికారులు ఫిర్యా నాయక్, బీట్ ఆఫీసర్ సిబ్బందితో కలసి గ్రామానికి చేరుకుని పులిపిల్లను స్వాధీనం చేసుకున్నారు. మల్కాపూర్‌లో ఓ ఆర్ఎంపీ వైద్యు నికి చూయించారు. అనంతరం పశువైద్యాధికారికి కూడా చూయించారు. అయితే అప్పటికే ఆ పులి పిల్ల చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. పులిపిల్ల పై పక్షులు దాడి చేసిన అనవాళ్లు ఉన్నాయని వైద్యులు తెలిపారు. పక్షులు నోటకరుచుకొని కిందపడేసి ఉంటాయని వైద్యులు అంటున్నారు. పులి పిల్ల లభించడంపై ప్రజలు భయా దోళన వ్యక్తం చేస్తున్నారు.

# రైతు సంక్షేమానికి సహకార సంఘం కృషి



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్య

కులకచర్ల, ఫిబ్రవరి 28: రైతు సంక్షేమానికి కులకచర్ల పీఏసీఎస్ కృషి చేస్తున్నదని పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ మినీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సర్వసభ్యసమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ, బంగారు రుణాలను అందించడంతో పాటు అనేక రకాలుగా సేవలు అందిస్తున్నామన్నారు. పీఏసీఎస్ ద్వారా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రైతులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటున్నామన్నారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ ఆధ్వ ర్యంలో మూడు నెలలుగా నిర్వహించిన వివిధ అంశాలను వివరించారు. పీఏసీఎస్ పదవీ కాలాన్ని ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పీఏసీఎస్ సిబ్బంది పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, వైస్ చైర్మన్ నాగరాజుయాదవ్, డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్, డైరెక్టర్లు నర్సింహులు, కొండయ్య, రత్నమ్మ, సత్యమ్మ, కృష్ణయ్య, భీమయ్య, ఆమ్లనాయక్, రాంచంద్రయ్య, పీఏసీఎస్ సీఈవో బక్కారెడ్డి, మేనేజర్ ఆంజనేయులు, గ్రామస్తులు జోగు వెంకటయ్యగౌడ్, ఆనందం, రాంరెడ్డి, వెంకటయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, రఘు, మొగులయ్య, యాదయ్య, శ్రీను, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



బొంరాస్‌పేట్‌లో



పెద్దేముల్‌లో

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 28: జాతీయ సైన్స్ డే సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులకు క్విజ్, సైన్స్ పోటీలను నిర్వహించారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు పెంచుకోవాలని, సైన్స్ డేతోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉందని చౌదర్‌పల్లి ప్రధానోపాధ్యాయులు రవీందర్‌గౌడ్ అన్నారు. **పెద్దేముల్ :** పెద్దేముల్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునిత మాట్లాడుతూ విద్యార్థులు సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మండల పరిషత్ అధికారి జర్నప్ప మాట్లాడుతూ సీవీ రామన్ ప్రపంచ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తగా ఎదగడం భారతీయులందరికి గర్వకారణమన్నారు. విద్యార్థులు బాల్యం నుంచి వైజ్ఞానిక అంశాల పట్ల అవగాహన పెంచుకోని శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందడుగు వేయాలన్నారు. మూఢ నమ్మకాలను నిర్మూలించడంలో సైన్స్ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు.

అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్, టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

**కులకచర్ల:** కులకచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, శ్రీకృష్ణవేణి పాఠశాలల్లో సైన్స్‌దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వివిధ రకాలుగా ప్రయోగాలు నిర్వహించారు. కేజీబీవీ పాఠశాల ఎస్‌వో దేవి ఆధ్వర్యంలో సైన్స్‌డేను నిర్వహించారు. కులకచర్ల శ్రీకృష్ణవేణి పాఠశాలలో నిర్వహించిన సైన్స్‌డే కార్యక్రమంలో కులకచర్ల ఎంఈవో అబీబ్‌హైమద్ పాల్గొని ప్రయోగాలను తిలకించి ప్రతిభను కనబర్చిన విద్యార్థులను అభినందించారు.

## మద్యం మత్తులో హోంగార్డును ఢీ కొన్నాడు..



వికారాబాద్, ఫిబ్రవరి 28 : డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తున్న పోలీసులను మద్యం మత్తులో వచ్చిన బైకిస్ట్ ఢీ కొట్టిన సం ఘటన వికారాబాద్ పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. ట్రాఫిక్ పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం... డ్రంక్ అండ్ డ్రైవ్ విధుల్లో భాగంగా వికారాబాద్ పట్టణం లోని ధర్మాం వెళ్లే రోడ్డు కట్టెల మిషన్ వద్ద ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. వికారాబాద్ పట్టణం లోని శ్రీరాంనగర్ తండాకు చెందిన ఓ వ్యక్తి మద్యం తాగి ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. డ్రంక్అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తున్న పోలీసులను చూసి బైక్ ఆపకుండా వారి పైకి దూసుకెళ్లాడు. విధుల్లో ఉన్న ట్రాఫిక్ హోంగార్డు కృష్ణను బలంగా ఢీ కొట్టాడు. దీంతో కృష్ణ తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన ట్రాఫి క్ పోలీసులు వికారాబాద్ ప్రభుత్వ దవా ఖానకు తరలించి మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఢీ కొట్టిన బైకిస్ట్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## హామీలు నెరవేర్చేవరకు సర్కార్‌ను నిలదీస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు గద్దె రాజేష్

దోమ, ఫిబ్రవరి 28 : మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్, జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ హెచ్చరించారు. దోమ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ ఆద్వర్యంలో దోమ మండల అధ్యక్షుడు చుక్కయ్య అధ్యక్షతన నిర్వహించిన వికలాంగుల హక్కుల రాజ్యాధికార సాధన సభకు రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే దివ్యాంగులకు ఆరువేల రూపాయలు పెన్షన్ ఇస్తామని, అట్రాసిటీ చట్టం అమలు చేస్తామని, ఆర్‌టీసీలో వందశాతం రాయితీ ఇస్తామని, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ తరహాలో పంచాయితీ ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పిచడమే కాకుండా మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి దివ్యాంగులను వేరు చేసి ప్రత్యేక శాఖను తెస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికీ ఏ ఒక్క హామీని నరవేర్చలేదని అన్నారు. రాష్ట్రంలో ఖాలీ అయిన ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలలో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పరిగి మండల అధ్యక్షుడు పసుల చంద్రయ్య, దోమ మండల మీడియా కన్వీనర్ టంకరి మహేష్, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, మంగమ్మ, కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 9 నుంచి బ్రహ్మోత్సవాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, ఫిబ్రవరి 28 ః పరిగిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 9వ తేదీన ప్రారంభమై 11వ తేదీ వరకు కొనసాగుతాయని స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పరిగిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన సమావేశంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారి బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించేందుకు తీర్మానించినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, మాజీ సర్పంచ్ సిద్దాంతి పార్థసారథి, నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో మునిగి యువకుడు మృతి



ధారూరు, ఫిబ్రవరి 28: ప్రమాదవశాత్తు గోదవరిఖరకట్ట వద్ద యువకుడు నీటిలో గల్లంతు...అంతలోనే మృతి చెందిన సం ఘటన భద్రాచలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ధారూరు మండలం హరి దాస్‌పల్లి గ్రామానికి చెందిన పత్తి బీమమ్మ, పత్తి నర్సింహులు చిన్న కుమారుడు పత్తి హరిప్ర సాద్ (19), ఖమ్మంలో ఉండే మేనత్త వద్దకు వెళ్లాడు. పత్తి హరిప్రసాద్ మేనత్త కుమారుడు పవన్ (19) లు భద్రాచలంలో సీతారామ చంద్ర స్వామి దర్శనా నికి కుటుంబ సభ్యులతో వెళ్లి గోదావరి ఖరకట్ట వద్ద పుణ్యస్నానాలకు అని వెళ్లి నీటిలో ఇద్ద రు గల్లంతు అయ్యారు. గజ ఈతగాళ్లు గా లించి ఒడ్డుకు చేర్చగా అప్పటికే యువకులు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

వికారాబాద్, ఫిబ్రవరి 28: ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. మంగళవారం ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ అమలు పై ఉన్నతాధికారులతో కలసి సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్‌లు, వివిధ శాఖల అధికారులతో ఆమె వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, సకాలంలో బస్సులు, వైద్య , మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని ఆమె తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులకు సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లేఅవుట్లను, ప్లాట్లను పరిశీలించి ఎల్ఆర్ఎస్‌ను వేగవంతం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్‌ప్రసాద్ లతో కలిసి పాల్గొన్న అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మార్చ్ 5 నుంచి మార్చ్ 25 వ తేదీ వరకు జరిగే పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం. శంకర్‌నాయక్, విద్యుత్‌శాఖ ఎస్.ఇ. నీలావతి, వైద్య, పోస్టల్ సిబ్బం ది, మున్సిపల్ కమిషనర్ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మత్తుకు బానిసలు కావద్దు




అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్

తాండూరు రూరల్, ఫిబ్రవరి 28 : విద్యార్థులు మత్తుకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తాండూరు ఎస్సైజ్ సీఐ బాలగంగాధర్ అన్నారు. శుక్రవారం తాండూరు మండలం, చెంగోల్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు గంజాయి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, హెరాయిన్ వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మత్తు పదార్థాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. తమ పిల్లలు ఏమీ చేస్తున్నారనే విషయాలపై ఆరా తీస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పర్శ్యానాయక్, ఎక్సైజ్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు.

## స్కూటీని ఢీ కొట్టిన లారీ.. తండ్రీకొడుకులు మృతి





తాండూరు రూరల్ ఫిబ్రవరి 28 : రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకులు మృత్యువాతపడ్డారు. శుక్రవారం కరణ్‌కోట ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...తాండూరు మండలం, చెంగోల్ గ్రామానికి చెందిన ఈడ్గి నర్సింహులుతోపాటు తండ్రి గోపయ్యగౌడ్ స్కూటీ పై తాండూరు దవాఖానకు వెళ్లారు. తిరిగి తాండూరు నుంచి చెంగోల్‌కు వెళుతున్న క్రమంలో బైపాస్ రోడ్డు దాటుతుండగా, ఓ లారీ (టీఎస్ 34టీబీ0118) అతివేగంగా వచ్చి స్కూటీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఈడ్గి నర్సింహులు (35) అక్కడికక్కడే మృతిచెందాడు. తండ్రి గోపయ్యగౌడ్ పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో తాండూరులోని ప్రైవేట్ దవాఖనాకు తర లించి, వైద్యం అందిస్తుండగా మృతి చెందాడు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## ■ మాజీ ఎమ్మెల్యే పరామర్శ..




కులకచర్ల, ఫిబ్రవరి 28 : మండల పరిధిలోని కాముని‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ బాలయ్యను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. బాలయ్య పక్షవాతానికి గురై ఆరు నెలల నుంచిడి ఇంట్లోనే ఉంటున్నాడు. ఆయన స్వగృహానికి వెళ్లిన మహేశ్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని, గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు పీరంపల్లి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ■ విద్యార్థులకు చట్టాలపై అవగాహన




కులకచర్ల, ఫిబ్రవరి 28 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం షీటీం సభ్యులు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయచట్టం, పోక్సోయాక్ట్, 100 డయల్, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటి పోలీసింగ్, మానవ అక్రమరవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్‌నిషేధం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుందని, సమస్యను పరిష్కరించేందుకు ఉన్న వనరులను, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీటీఎం సభ్యులు మనీషా, శోభారాణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆక్రమిత స్థలాన్ని పరిశీలించిన ఎమ్మార్వో



యాలాల, ఫిబ్రవరి28: యాలాల మండల పరిధి కోకట్ శివారు, తాండూరు హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమి ఆక్రమణకు గురైందన్న విషయం తెలుసుకొని ఎమ్మార్వో అంజయ్య ఆ భూమిని శుక్రవారం ఆర్ఐ శివచరణ్‌తో కలసి పరిశీలించారు. ఆక్రమణకు గురైన భూమి కేలో ఇండియా మినీ స్టేడియం కొరకు ఆధీనంలోకి తీసుకోవడం కోసం జిల్లా కలెక్టర్ గతంలో ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.



వికారాబాద్, ఫిబ్రవరి 28: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ మార్చ్ 2 న హైదరాబాద్‌లో ధర్నా చౌక్ కేంద్రంగా నిరసన కార్యక్రమం ఉంటుందని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు పట్నం రాఘవేందర్, రాష్ట్ర సాహిత్య సభ్యులు మురహరినాథ్‌లు తెలిపారు. ఇందుకు సంబంధించిన యుద్ధభేరి పోస్టర్‌ను శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని శివారెడ్డిపేట,ఆలంపల్లి పాఠశాలలో ఆవిష్కరించారు.